# SKP MONTHLY NEWS BULLETIN

## S.K.P. GOVT. DEGREE COLLEGE (A)

Guntakal, Ananthapuram District, Andhra Pradesh

## Vision of the College

- To make quality higher education accessible to the marginalized sections of western parts of Anantapur district.
- To make Institution a repository of rich cultural heritage and tradition.
- To develop a dynamic environment for spreading its extension activities and other services to create consciousness among different sections of people.
- To create awareness on various important issues like environment, women empowerment, rural development, human rights etc.
- To make the local community responsive to its objectives.

**Editorial Board**

Chairman : Dr A Lakshmaih, Principal
Coordinator : Smt B Jameela Beebi, Lec. and Coordinator , IQAC
Members :
Dr. R.Nagaraju , Lec. in English
Sri PJ Sastry , Lec. in Commerce
Sri ARS Sharma, Lec. in Physics
Dr. C.BalaKrishna , Lec. in Telugu
Smt. S.Devi Chaitanya , Lec. in Pol. Sci.
K Kalyan, Student, BSc
S Ganesh, Student, BCom
B Chandrakala, Student, BA

**Month: November Year: 2024 Vol: 1 Issue: I**

**Contents**


| Contents | Page No. |
|---|---|
| 1. Staff Achievements | |
| 2. Students' Achievements | 1-1 |
| 3. Community Corner | 1-7 |
| 4. News from Departments | 8-8 |
| 5. Alumni Corner | |
| 6. Sports and Cultural Corner | 9-9 |
| 7. Research and Capacity Building Programmes | |
| 8. Upcoming Events | 9-9 |
| 9. Any other Important and Relevant Information related to the Institution | 9-12 |
| 10. Press Clippings | 12-19 |


## From Principal's Desk

*It is my pleasure to share brief events that have taken place in our college in this edition. We have made another step ahead in fulfilling the Vision and Mission of our college in taking care of our Girl Students by Certificate programmes and strides in higher levels of learning in book authorships by our staff. I wish all our stake holders very best in their lives.*

## STUDENTS ACHEIVEMENTS

### I. Selection of NSS Volunteer for NIC & Appreciation

Mr. U Pavan Kumar, II B.Sc. (CS) student was selected for SKU Team on 06-11-2024 to attend NIC Camp held at Patan, Gujarath State from 08-11-2024 to 14-11-2024. Principal and Staff appreciated him on 18-11-2024.






## COMMUNITY CORNER

### II. Clean and Green Program

All the NCC Cadets were participated in Clean and Green Program on 06-11-2024 at the entrance part of the College Campus. Also, all the Botany, Micro-biology and Commerce students were participated at Botanical Garden and Commerce block on 08-11-2024.





### III. National Education Day, Minorities Welfare Day

NSS and IQAC have organized "National Education Day' in memory of Maulana Abul Kalam Azad, the First Education Minister of India on 11-11-2024. All staff and students were participated.





## IV. National Library Week Celebrations

In view of National Library Week Celebrations, the Department of Library Science has conducted Essay Writing, Elocution Competitions etc., from 12-11-2024 to 20-11-2024. Arranged Books exhibition at Library on 15-11-2024. Our students visited to Public Library, Guntakal and Dr. Ambedkar Library at Ambedkar Nagar, Guntakal on 16-11-2024 and finally conducted a valedictory function. Sri RV Prasad, Librarian (Rtd.) and Sri GV Ramana, Librarian from SSGS Degree College, Guntakal were graced the occasion and distributed the prizes to winners. Finally, Our Staff, Dr. K. Gopi Naik was invited by the Librarian, Public Library, Guntakal as a Guest of Honour on 20-11-2024.












SKP Govt Degree College (AUTONOMOUS)
GUNTAKAL, Anantapuramu

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

## V. Job Mela

JKC has conducted a Job Mela on 19-11-2024 by inviting 10 Companies in associating with Skill Development Corporation. Totally 240 candidates were attended for interview and finally 187 candidates were qualified and selected for the Jobs.










## VI. Free Mid-Day Meals to Rural Students

Free Mid- Day Meal Program was launched by Sri Gummanur Narayana Swamy Garu, TDP Leader on 20-11-2024 which was sponsored by Sri Gummanur Jayaram Garu, MLA, Guntakal Constituency. They promised to provide the Food for 100 students daily. Also he has provided 100 Steel Plates to the students on 22-11-2024.









## VII. Blood Donation Camp

NSS & RRC in association with Jana Vignana Vedika organized a Blood Donation Camp on 23-11-2024. Dr S Hari Prasad Yadav, State Secretary, JVV motivated he students and gave awareness on Blood Donation. Nearly 50 students were actively participated in donating the Blood t the Govt. Area Hospital, Guntakal.






## VIII. NCC Day Celebrations

NCC Day Celebrations were conducted on 24-11-2024. Sri Noor Mahammed, Ex- Army was participated and addressed the gathering on the role of NCC in Nation Building. Students, NCC Cadets and Staff were participated.





## IX. Awareness program / Competitions/ Rally on HIV/AIDS

The Red Ribbon Club (RRC) organized an HIV/AIDS Awareness Programme on 28-11-2024. Dr. S. Madhava Rao, an alumnus of the college, was invited as the guest speaker. As part of the awareness activities, various student competitions such as Rangoli and Poster Painting were held on 29-11-2024. On 30-11-2024, a rally and human chain were conducted at Ambedkar Circle, where students raised slogans on HIV/AIDS to spread awareness among the public.








## X. Jyothi Rao Pule Vardhanthi

Sri Jyothi Rao Pule Vardhanthi was observed on 28-11-2024 by inviting Dr S Madhava Rao, Alumnus and founder of the ‘Mahaneeyula Samsmarana Seva Samithi’, Guntakal.




## XI. Awareness on Cyber Bullying

As per the instructions of the CCE, all staff and students watched the live program on “Awareness on Cyber Bullying and Social Media Abuse," conducted by SRR & CVR Government Degree College, Vijayawada, on 25-11-2024. Following the same instructions, an awareness program was organized on 30-11-2024 at the college by inviting Advocates Dr. B.S. Krishna Reddy and Sri B. Thimmappa as resource persons.






## NEWS FROM DEPARTMENTS

### XII. Industrial / Field Visits

The Department of Commerce organized an industrial visit on 12-11-2024 to provide students with practical exposure related to their curriculum. Similarly, the Department of Zoology conducted a field trip on 15-11-2024 to Sri Farms Poultry and Sericulture Unit in Thimmapuram Village. Additionally, on 18-11-2024, B.Sc. (BZC) students visited the Botanical Garden at Sri Krishnadevaraya University (SKU), which conserves nearly 800 plant species. They also toured the SKU Herbarium, where various plant specimens are preserved for academic study.






### XIII. Indian Constitution Day Celebrations

The Departments of Political Science & NCC were conducted Indian Constitution Day on 25-11-2024 and distributed prizes to the students. “Mass reading of the Preamble of the Constitution of India” by all the students. 140 students were participated in this celebration.





### XIV. Quiz Competitions for I Year Students

The Department of Commerce has conducted a Quiz Program to all I Year Commerce & BBA students on Financial Managements on 28-11-2024.





## SPORTS AND CULTURAL CORNER

### XV. SKU-Inter Collegiate Women Tournament

Our Girl students were participated in SKU-Inter Collegiate Women Tournament held at SSGS Degree College (A), Guntakal from 03-11-2024 to 04-11-2024. 20students were participated.

### XVI. SKU Group C Tournament

Our 25 Students were participated in Group C Tournament held at SSGS Degree College (A), Guntakal from 08-11-2024 to 09-11-2024.

### XVII. Kabaddi Selections

Kum. Prameela, I B.Sc. (Computer Science) got selection for South Zone Kabaddi competitions on 23-11-2024 as member of the SK University Team.

## UPCOMING EVENTS

- World AIDS Day on 01-12-2024, Computer Literacy Day on 02-12-2024, National Pollution Control Day on 02-12-2024

## OTHER INFORMATION

### XVIII. RJDCE Visit

Dr D Nagalinga Reddy, RJDCE, Zone- IV, Kadapa made a surprise visit to the College on 04-11-2024 and interacted with the students and staff and verified all Academic and Administrative records.

### XIX. ABC Ids Creation

Mr. M Jakeer Hussain, Coordinator and all class in-charges were participated in the registration process of ABC Ids creation to all the students on 05-11-2024.

### XX. Staff Meeting

Smt. B Jameela Beebi, Coordinator, IQAC has been conducted a meeting on AQARs of 2021-22 & 2022-23 Academic Years on 07-11-2024.

### XXI. Academic Council Meeting

In the process of Autonomous status, conducted a Academic Council Meeting on 08-11-2024 in Hybrid Mode by inviting all the members and in-charges of the departments and got approved all the resolutions related to BOS and Examinations.






## XXII. II Mid Exams

As per the directions from SKU, conducted II Mid Examinations to III & V Semester Students from 12-11-2024 to 13-11-2024.

## XXIII. Tahsildar Visit

Smt Ramadevi, Tahsildar, Guntakal and Revenue Staff members have visited to survey the land on 13-11-2024 to proposed Govt. Polytechnic College building.

## XXIV. Training Class

The Mandal Revenue Department has organized a training class on 15-11-2024 to their staff in view of Water Association Committee elections to be held in the month of December.







## XXV. Donation

Dr. K. Hanumantha Reddy, Lecturer and CPDC member donated groceries to the Girl students who are staying at Temporary Hostel in the Campus on 17-11-2024.



## XXVI. Guest Lecture

Dr G Ramakrishna, Lecturer in Hindi has been invited by the Department of Hindi, Govt. College (A), Ananthapuramu to deliver a Guest Lecture on 20-11-2024.



## XXVII. Visit to Classes

The Principal visited the classes and enquired about the syllabus and other academic activities on 22-11-2024.







## XXVIII. Free Eye Testing Camp

"Saksham", NGO a part of RSS organized Free Eye Testing Camp at SV Community Hall, Guntakal on 24-11-2024. Principal was invited as Guest for the occasion.

## XXIX. Training Class to Field Investigators

A training class to Field Investigators was conducted by the Resource Persons from the School Education on PAARKH Examination to 3rd, 6th, & 9th Class students on 26-11-2024.





## XXX. SKU III & V Semester Examinations

As per the Directions of the DOE, SK University, UG Examinations for III&V Semester Commence from 26-11-2024.

## XXXI. An awareness program on Child Marriages

An awareness program on Child Marriages was organized at Govt. Junior College, Guntakal on 27-11-2024. The Principal was invited as Guest to talk on Child marriages and its impact on the society.






## PRESS CLIPPINGS

ఈనాడు
epaper.eenadu.net

### జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక



పవన్‌కుమార్

గుంతకల్లు, న్యూస్‌టుడే : జాతీయ సమైక్యతా శిబిరానికి ఎస్‌కే యూనివర్సిటీ తరఫున స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ పవన్‌కుమార్ ఎంపికయ్యారు. ఆయన్ను కళాశాలలో ప్రధానాచార్యుడు లక్ష్మయ్యతో పాటు అధ్యాపకులు మంగళవారం అభినందించారు. గుజరాత్‌లోని బాంద్రాలో సమైక్యతా శిబిరం ఈనెల 8 నుంచి వారం రోజుల పాటు జరగనుంది. శిబిరంలో జరిగే వివిధ పోటీల్లో వాలంటీర్ పాల్గొననున్నారు.

Date : 06/11/2024 EditionName : ANDHRA PRADESH ( ANANTAPUR. ) PageNo :

### ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి..



పవన్‌కుమార్

గుంతకల్లుటౌన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్కేపీ డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ కంప్యూటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యూ పవన్‌కుమార్ ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య మంగళవారం తెలిపారు. ఎస్కే యూనివర్సిటీ పరిధిలోని ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలోని బాంద్రాలో ఈనెల 8నుంచి 14వ తేదీ వరకు జరిగే ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి వివిధ కళాశాలల నుంచి పది మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. పవన్‌కుమార్‌కు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు అభినందనలు తెలిపారు.

సాక్షి

### జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక



పవన్‌కుమార్

గుంతకల్లుటౌన్: గుజరాత్ రాష్ట్రంలోని బాంద్రా పట్టణంలో ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకూ నిర్వహించనున్న ఎన్‌ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి యు.పవన్‌కుమార్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. ఎస్కే యూనివర్సిటీ తరపున 10 మంది ఈ శిబిరంలో పాల్గొననున్నారని, అందులో తమ కళాశాల సెకిండియర్ బీఎస్సీ విద్యార్థి పవన్‌కుమార్‌కు అవకాశం లభించడం సంతోషదాయకమని ప్రిన్సిపాల్, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ నారాయణ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

06/11/2024 | Ananthapur(Tadipatri) | Page : 9
Source : https://epaper.sakshi.com/

4 గుంతకల్లు / ఉరవకొండ

### డిగ్రీ కళశాలలో అటానమస్ స్టేటస్‌పై సమావేశం



సమావేశంలో హాజరైన అధికారులు

గుంతకల్లు అర్బన్ నవంబర్ 8 (ఆంధ్రప్రభ): స్థానిక ఎస్ కె పి, ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో శనివారం అకాడమిక్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కళాశాల అటానమస్ స్టేటస్ సాధించిన తర్వాత సొంతంగా సిలబస్ ఫ్రేమ్ చేసుకొని పరీక్షలు నిర్వహించుకొనుటకు గాను బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆమోదం పొందుటకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 11.30 కి ఆన్లైన్ లో జరిగిన ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య చైర్పర్సన్ గా వ్యవహరించారు. అకాడమిక్ కౌన్సిల్ సమావేశం ఉద్దేశం ఆవశ్యకత వర్ణించినట్లు తెలిపారు. ఎస్కే యూనివర్సిటీ ప్రొఫెసర్ బి రవి ప్రసాద్ రావు డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ ప్రొఫెసర్, ఎస్. గీతాంజలి డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాకర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎస్ కె ఐ ఎం, ఈ సమావేశంలో పాల్గొని సిలబస్ పరీక్షల తీరు ఇంటర్న్షిప్‌లో విషయాలపై ప్రజెంటేషన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆడిటర్ ఓబులేష్ కుమార్, ప్రముఖ న్యాయవాది మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ టి.ఎస్ కృష్ణారెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ అన్వర్ భాష, రిటైర్డ్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ప్రముఖ ఆర్టిస్ట్ ఇంజనీర్ బాల వెంకటేశ్వర్లు, పాల్గొన్నట్లు తెలిపారు. అంతేకాకుండా కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఆర్. నాగరాజు, సీనియర్ ఫ్యాకల్టీ ఏ రవిశంకర్ శర్మ, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రేపు జాబ్‌మేళా

గుంతకల్లుటౌన్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ, జేకేసీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయం 10 గంటలకు గుంతకల్లులోని ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య, జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ నాగరాజు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. హెచ్‌డీఎఫ్‌సీ, మెడ్ ప్లస్, టాటా ఎలక్ట్రాన్, కేఎల్ గ్రూప్, హావెల్స్, బిగ్ బాస్కెట్, డైకిన్(ఏసీ), ఐఐఎఫ్ఎల్, క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ్, జరీకర్త్, హీల్ మై ఫ్యామిలీ హెల్త్ కేర్ కంపెనీల్లో ఉద్యోగాలకు అర్హులైన వారిని ఆయా కంపెనీల ప్రతినిధులు ఎంపిక చేయనున్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు తమ విద్యార్హత, ఆధార్‌కార్డు, బయోడేటాను వెంట తీసుకెళ్లాలి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రేపు ఉద్యోగ మేళా

**గుంతకల్లు:** స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 19న ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యుడు లక్ష్మయ్య ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, కళాశాలకు చెందిన జవహర్ నాలెడ్జి కేంద్రం నిరుద్యోగ యువతీయువకుల కోసం మేళాను నిర్వహిస్తునట్లు ఆయన పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ పూర్తి చేసి 35 ఏళ్ల లోపు వయసున్న వారు మేళాలో పాల్గొనడానికి అర్హులన్నారు.

## రేపు జాబ్‌మేళా

గుంతకల్లుటౌన్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్కేపీ డిగ్రీ కళాశాలలో ఈనెల 19వ తేదీ మంగళవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జవహర్ నాలెడ్జ్ సంయుక్తాధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ, మెడ్‌ప్లస్, టాటాఎలక్ట్రానిక్స్, కేఎల్‌గ్రూప్స్, బిగ్‌బాస్కెట్, డైకిన్‌ఏసీ, ఐఎఫ్ఎల్, క్రెడిట్ అసెస్‌గ్రామీణ, జారీ క్రాట్, హెల్త్‌కెర్‌తో పాటు పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. నిరుద్యోగ యువత తమ బయోడేటాతో పాటు ఆధార్, విద్యార్హత సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.

## ఎస్‌కెపీ ప్రభుత్వ కళాశాలలో జాబ్‌మేళా

**గుంతకల్లు అర్బన్ నవంబర్ 20 (ఆంధ్రప్ర) :** గుంతకల్లు పట్టణంలోని ఎస్ కే పి ప్రభుత్వ కళాశాలలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సమస్త ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువ[illegible] అందరూ ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉ[illegible] సంపాదించుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాను దాదాపుగా 11 కంపెనీల ప్రతినిధులు నిర్వహించగా దాదాపుగా 240 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని అందులో 187 మంది ఉద్యోగానికి అర్హత సాధించారని 46 మంది తదుపరి ఇంటర్వ్యూకు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ మహేష్, సీడ్ ఏపీ జె డి ఎం, నారాయణ స్వామి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. లక్ష్మయ్య, జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ నాగరాజు, ఇతర స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.




సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్

Activat

## 187 మందికి ఉద్యోగావకాశాలు




**ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం**

గుంతకల్లుటౌన్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జేకేసీ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన జాబ్‌మేళా ద్వారా 187 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగావకాశాలు లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ, మెడ్‌ప్లస్, టాటా ఎలక్ట్రాన్, కెఎల్.గ్రూప్, హావెల్స్, బిగ్ బాస్కెట్, డైకిన్ ఏసీ, ఐఐఎఫ్ఎల్, క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ్, జాయ్‌కార్ట్, హీల్ మై ఫ్యామిలీ హెల్త్ కేర్, యాక్సిస్‌బ్యాంక్, యంగ్ ఇండియా కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులు జాబ్‌మేళాకు హాజరైన 240 మంది నిరుద్యోగ యువతీ, యువకులను ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 187 మందిని వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో కళాశాల జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ నాగరాజు, నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మహేష్, సీడాప్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 187 మంది ఉద్యోగాలకు ఎంపిక

గుంతకల్లుటౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్కేపీ డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ మేళాను నిర్వహించారు. 11 కంపెనీల ప్రతినిధులు మేళాలో పాల్గొన్నారు. 240 మంది నిరుద్యోగులు పాల్గొనగా 187 మంది ఎంపికయ్యారు. 46 మంది తరుపరి ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను ఆయన అభినందించారు. జిల్లా నైపుణ్యాధికారి మహేష్, సీడాప్ జేడీఎం నారాయణస్వామి, జేకేసీ కోఆర్డినేటర్ ఆర్ నాగరాజు, కళాశాల, స్కిల్ డెవలప్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగమేళాకు స్పందన

**గుంతకల్లు**: ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనుగడ సాగించాలంటే పోటీపడక తప్పదని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉద్యోగ మేళా జరిగింది. మేళాకు హాజరైన నిరుద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి మహేశ్, కళాశాల ప్రధానాచార్యుడు లక్ష్మయ్య మాట్లాడారు. మేళాలో 11 కంపెనీలకు చెందిన ప్రతినిధులు, 240 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. వీరిలో 187 మంది ఎంపిక కాగా, 46 మంది తరువాత జరిగే ఎంపికకు అర్హత సాధించారన్నారు. అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. నైపుణ్యాభివృద్ధి సంస్థకు చెందిన అధికారులు నారాయణస్వామి, జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ నాగరాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 46 మంది ఎంపిక




**గుంతకల్లు నవంబర్ 19 ప్రజా జ్యోతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలో సుమారు 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. 240 మంది పాల్గొనగా187 మంది ఎంపికయ్యారు,46 మంది తదుపరి ఇంటర్వ్యూలో ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగం పొందిన వారికి కంపెనీ ప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాధికారి మహేష్, సీడప్ జేడీఎం నారాయణ స్వామి,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.లక్ష్మయ్య పాల్గొన్నారు.

### ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## గ్రంథాలయ వారోత్సవాలు

**గుంతకల్లు నవంబర్ 20 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో కళాశాల గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ముగింపు కార్యక్రమాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ ఎస్ జి ఎస్ కళాశాల వెంకటరమణ, లైబ్రేరియన్ వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని ప్రస్తుత



టెక్నాలజీ యుగంలో పుస్తక పఠనం అలవాటు లేకుండా వెళ్ళిపోయింది కాబట్టి దీని ప్రాముఖ్యతను విద్యార్థులు గ్రంథాలయానికి తరచూ వెళ్లి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అలాగే మరొక విశిష్ట అతిధి లైబ్రరీ ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రసాద్ (బుక్కపట్నం ) మాట్లాడుతూమనిషి శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం ఎంత అవసరమో మనిషి జ్ఞానం ,అభివృద్ధి చెందాలంటే పుస్తక పఠనం అంత ప్రాముఖ్యత కలిగి ఉందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులకు అవగాహన కల్పించుటకు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న విలువైన గ్రంథాలను ఈ సందర్భంగా ప్రదర్శనలో ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సీఎం ఓబులేష్ , గ్రంథాలయ ఇన్చార్జ్ ఎస్ జరుల్ల, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పి జనార్దన్ శాస్త్రి , లైబ్రేరియన్ ఎం మల్లేష్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

## ముగిసిన గ్రంథాలయవారోత్సవాలు

గుంతకల్లు, నవంబర్ 20 ప్రభాతవార్త


విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న వక్తలు

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా పట్టణం లోని గ్రంథాలయంలో ముగింపు కార్యక్రమం గ్రంథాలయ అధికారి పి.కమ్మన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌కెపి డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సి పాల్ డాక్టర్ గోపినాయక్‌చౌహాన్, జూనియర్ కళాశాల లెక్చరర్ వెంకటేశ్వరరావు, సరోజినీనాయుడు బాలికల హైస్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం బిఎల్ జ్యోతి హాజరై ప్రసంగించారు. గ్రంథాలయాల్లో పోటీపరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అనేకం వుంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా విద్యార్థులు ఫేస్‌బుక్, వాట్సాప్ లాంటి సోషల్‌మీడియాగా దూరంగా వుండాలన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని అధిగమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక మహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథాలయఅధికారిని హేమలత, రికార్డ్ అసిస్టెంట్ రాము, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

www.suryaa.com

21 Nov 2024 - Page 12

## ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమానికి గ్రంధాయాధికారి పి.కమ్మన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ గోపినాయక్ చౌహాన్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్కెపి డిగ్రీ కాలేజీ శ్రీ వెంకటేశ్వరరావు, లెక్చరర్ ఎస్కెపి జూనియర్ కాలేజీ, బి ఎల్ జ్యోతి, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ సరోజినీ నాయుడు గర్ల్స్ హై స్కూల్ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంధాలయాధికారి పి కమ్మన్న మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు,ప్రతి ఒక్కరికి ఉపయోగపడే అన్ని రకములైన పుస్తకములు గ్రంధాలయమునందు అందుబాటులో ఉన్నాయని వాటిని ఉపయోగించుకొని విజ్ఞానము పెంచుకోవాలని కోరారు. ముఖ్యముగా పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను ఉపయోగించుకోని జీవితం లో ఉన్నత స్థాయికి ఎదగాలని అకాక్షించారు. ముఖ్య అతిథి గోపినాయక్ చౌహాన్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుండే గ్రంధాలయానికి వెళ్లి పుస్తకాలు చదవడం నేర్చుకోవాలని తెలిపారు. ప్రపంచ మేధావులందరు కూడా నిరంతరం పుస్తకాలు చదవడం వల్లే ప్రపంచం లో గొప్ప వాళ్ళు గా పేరు తెచ్చుకున్నారు అని తెలిపారు. మరో ముఖ్య అతిథి వెంకటేశ్వరరావు



మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోన్ ఉపయిగించడం వల్ల వారు విద్య లో వెనుకబడుతున్నారని కావున అందరు పుస్తక పఠనం మీద దృష్టి పెట్టాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సందేశించారు. ఈ కార్యక్రమం చివర వ్యాసరచన, వక్రుత్వ, చిత్రలేఖన, పోటీలయందు పాల్గొన్న వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సహా గ్రంధాలయాధికారిని శ్రీమతి ఎమ్ హేమలత, రికార్డు అసిస్టెంట్ సి రాము వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు పాఠకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో విద్యార్థులకు భోజనం

**గుంతకల్లు, న్యూస్‌టుడే :** ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులకు భోజన సౌకర్యాన్ని కల్పించి ఎమ్మెల్యే జయరాం తన గొప్ప మనసును చాటుకున్నారు. ప్రభుత్వ తోడ్పాటు లేకుండా తన సొంత నిధులతో భోజన సౌకర్యాన్ని అందించారు. ఎమ్మెల్యే తరపున అతని సోదరుడు తెదేపా నాయకుడు నారాయణ స్వామి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కళాశాలలో బుధవారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు. గ్రామాలనుంచి వచ్చే విద్యార్థులు మధ్యాహ్నం భోజనం లేక ఇబ్బంది పడుతున్నారని, వారిని ఆదుకోవాలని ప్రధానాచార్యుడు లక్ష్మయ్య ఎమ్మెల్యేను 20 రోజుల కిందట కోరారని వారు తెలియజేశారు. పరిస్థితిని అర్థం చేసుకున్న ఎమ్మెల్యే భోజనం సౌకర్యాన్ని కల్పించారన్నారు. ప్రభుత్వ వసతి గృహం ప్రారంభం అయ్యే వరకు ఎమ్మెల్యే భోజనాన్ని సరఫరా చేస్తారని వారు ప్రకటించారు. కళాశాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం, ఇండోర్ స్టేడియం, ప్రహరీల పునరుద్ధరణ చేపడతామన్నారు. ఆలూరు, గుత్తి ఆసుపత్రులకు వచ్చే గర్భిణులకు ఎమ్మెల్యే భోజన సదుపాయం కల్పిస్తున్నారన్నారు. ప్రధానాచార్యుడు డాక్టర్ లక్ష్మయ్య, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహమ్మద్, యాదవ కార్పొరేషన్ డైరెక్టరు మస్తాన్‌యాదవ్, తెదేపా నాయకులు కృష్ణారెడ్డి, హనుమంతు, మహమ్మద్ ఖాజా, మస్తానప్ప, గౌసియా, యాస్మిన్, ప్రతాప్, వలీబాషా, ఫజులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు భోజనాన్ని వడ్డిస్తున్న తెదేపా నాయకుడు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షుడు ఆనంద్

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సొంత నిధులతో విద్యార్థులకు భోజన వసతి

### -భోజన వసతిని ప్రారంభించిన గుమ్మనూరు నారాయణ స్వామి

గుంతకల్లు నియోజకవర్గం బహుజన టైమ్స్ ప్రతినిధి (ఆనందరాజు): శ్రీ కనకా పరమేశ్వరి డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సొంత నిధులతో విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే సోదరులు గుంతకల్లు టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి బుధవారం ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే సొంత ఖర్చులతో విద్యార్థులకు భోజనం వసతి కల్పించడం చాలా హర్షించదగ్గ విషయమని, ఎస్కేపి కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య మరియు అక్కడ ఉన్న విద్యార్థిని,విద్యార్థులు కూడా ఎంతో సంతోషాన్ని తెలియజేయడం జరిగింది. గుమ్మనూరు నారాయణ స్వామి ఎస్ కే పి ప్రభుత్వ కళాశాల అంటేనే ఒక మంచి గుర్తింపు ఉందని ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉపాధ్యాయు లుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా పారిశ్రామకవేత్త లుగా,



రాజకీయవేత్తలుగా ఈ కళాశాలలో చదివి ఎంతో గొప్ప వ్యక్తులుగా ఎదిగారని అలాంటి కళాశాల లో చదువుతున్న మీరు కూడా ఎంతో గొప్ప వ్యక్తులుగా ఎదిగి కళాశాలకు, ప్రిన్సిపాల్ కు,లెక్చరర్లకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని నారాయణస్వామి తెలియజేశారు. అనంతరం గుమ్మనూరు నారాయణ స్వామి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి, విద్యార్థులతో కలిసి భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు



బండారు ఆనంద్, మున్సిపల్ కౌన్సిల్ స్టాండింగ్ నెంబర్ బిఎస్ కృష్ణా రెడ్డి,బిజెపి నాయకురాలు వనగొంది విజయలక్ష్మి ,వడ్డే రమేష్,గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ నయూం హమ్మద్ భాష,కౌన్సిలర్లు,టిడిపి నాయకులు తలారి మస్తానప్ప,ప్రతాప్ రెడ్డి, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, ప్రతాప్,గుజిరి ఖాజా, పజులు,యాస్మిన్, రత్న,ఎన్. రవికుమార్,అశోక్,గౌసియా, ఎన్డీఏ కూటమి టిడిపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనం

గుంతకల్లు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఇళ్లకు వెళ్లలేని విద్యార్థుల కోసం భోజనాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ప్రిన్సిపాల్ లక్ష్మయ్య చేసిన విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి కళాశాలలో బుధవారం ఉచితంగా మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




**గుంతకల్లు: కళాశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు**

గుంతకల్లు పట్టణంలోని ఎస్కేప్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, గుంతకల్లు టీడీపీ మండల ఇన్‌ఛార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలతో గ్రామీణ విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించామన్నారు.

04:55 PM,20th Nov 2024

## 26 నుంచి డిగ్రీ మెగా సప్లిమెంటరీ పరీక్షలు

**ఎస్కేయూ న్యూస్‌టుడే:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ విధానంలో పరీక్షలు తప్పిన విద్యార్థులకు ఈ నెల 26 నుంచి మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జీవీ రమణ, పరీక్షల నియంత్రణ అధికారి లోకేష్ తెలిపారు. 3, 5 సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. హాల్‌టికెట్లు ఈ నెల 23 నుంచి జ్ఞానభూమి పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. 57 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు.

## ఎస్కేపీ విద్యార్థిని సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

**గుంతకల్లు అర్బన్ నవంబర్ 22 (ఆంధ్రప్రభ)** : స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ చదువుతున్న విద్యార్థిని ఎన్. ప్రమీల యూనివర్సిటీ స్థాయిలో కబాడీ విభాగంలో మంచి ప్రదర్శన చూపించి సౌత్ జోన్ కబాడీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య తెలిపారు. ఈనెల 29వ తేదీ నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు జరిగే అలగప్ప యూనివర్సిటీ కరైకుడి చెన్నైలో, సౌత్ జోన్ కబడ్డీ పోటీల్లో ప్రమీల పాల్గొంటుందని అక్కడ మంచి ప్రదర్శన చూపించి గెలుపుతో తిరిగి రావాలని ప్రిన్సిపల్ లక్ష్మయ్య అభినందించారు. ఈ సందర్భంగా కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ పి జనార్దన్ శాస్త్రీ, ఎన్ సి సి ఆఫీసర్ డాక్టర్ సి. బాలక్రిష్ణ ఫిజికల్ డైరెక్టర్ జి. సురేష్, మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.


సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI. | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | శనివారం 23 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 296/ పేజీలు : 8 / వెల : రూ.5/-



బ్యాంకు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారా?


## సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపికైన ఎస్కేపి

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని



**గుంతకల్లు నవంబర్ 22 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎన్.ప్రమీల బీఎస్సీ కంప్యూటర్స్ మొదటి సంవత్సరం కబడ్డీ విభాగంలో యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రదర్శన చూపించి సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపిక అయ్యింది. ఈ నెల 29 నుండి డిసెంబర్ 02 వరకు అలగప్ప యూనివర్సిటీ కరైకుడి చెన్నైలో సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు పాల్గొంటుంది. ఈ సందర్భంగా కాళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మయ్య మరియు కామర్స్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ డాక్టర్ పి. జనార్దన్ శాస్త్రి ఎన్.సీ.సీ ఆఫీసర్ డాక్టర్ సి. బాలకృష్ణ ,ఫిజికల్ డైరెక్టర్ జి. సురేష్ ,అధ్యాపకులు విద్యార్థిని ఎన్. ప్రమీల ను అభినందించారు.

## సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు ఎంపిక



విద్యార్థిని ప్రమీలను అభినందిస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్: చెన్నైలోని అలగప్ప యూనివర్సిటీలో ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2 వరకూ నిర్వహించనున్న సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ ఫస్టియర్ విద్యార్థిని ఎన్.ప్రమీల ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రమీలను ప్రిన్సిపాల్‌తోపాటు కామర్స్ హెచ్‌ఓడీ జనార్దన్‌శాస్త్రి, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, పీడీ జి.సురేష్ అభినందించారు. సౌత్‌జోన్‌లో పోటీల్లో ప్రతిభ కనబరిచి కళాశాలకు, ఎస్కే యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## సాక్షి

## రక్తదాన శిబిరానికి స్పందన

**గుంతకల్లు:** స్థానిక ఎస్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేవీవీ, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ సంయుక్తంగా శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబరానికి విశేష స్పందన లభించినట్లు జేవీవీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.హరిప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య, టూటౌన్ సీఐ ఏపీ మస్తాన్, రూరల్ ఎస్ఐ రాఘవేంద్ర తదితరులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అపోహలు వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. ఈ సందర్భంగా 50 మందికి పైగా విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సెయింట్ పీటర్ స్కూల్ కరస్పాండెంట్ మాథ్యూ, ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ నారాయణ, ఎన్‌సీసీ ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, నేషనల్ వలంటీర్ సంజీవ్‌రాముడు తదితరులు పాల్గొన్నారు.


24/11/2024 | Ananthapur(Tadipatri) | Page : 11
Source : https://epaper.sakshi.com/


## రక్తదానం చేద్దాం.. ప్రాణాలు కాపాడుదాం



రక్తదానం చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

**గుంతకల్లు, న్యూస్‌టుడే:** రక్తదానం ప్రాణ దానంతో సమానమని ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు లక్ష్మయ్య, రెండో పట్టణ సీఐ మస్తాన్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ అన్నారు. కళాశాలలో శనివారం జేవీవీ, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాలు సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. యువతీయువకులు రక్తదానానికి ముందుకు రావాలన్నారు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తం అవసరమని, వారిని ఆదుకోవడానికి రక్తదాతల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ అధికారులు నారాయణ, బాలకృష్ణ, గ్రామీణ ఎస్ఐ రాఘవేంద్ర, అధ్యాపకులు నాగరాజు, సురేశ్, వేదిక నాయకులు సంజీవరాయుడు, చంద్రశేఖర్, లింగమూర్తి పాల్గొన్నారు.

24 Nov 2024 - Page 7

# రక్తదానంపై అపోహలు వీడాలి

గుంతకల్లు, నవంబర్ 23 ప్రభాతవార్త



ప్రశంసాపత్రాలను అందచేస్తున్న సిఐ మస్తాన్

రక్తదానంపై అపోహలు వీడాలని టూటౌన్ సిఐ ఏపి మస్తాన్ అన్నారు. జనవిజ్ఞానవేదిక, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సిఐ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రక్తదానం చేయడం సామాజికబాధ్యతగా బావించాలని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తిలో 5 నుండి 6 లీటర్ల రక్తం వుంటుందని ప్రతి మూడు నెలలకు ఒకమారు రక్తదానం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ రాఘవేంద్రప్ప, జెవివి రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, ఎన్‌సిసి నేషనల్ వాలంటీర్ సంజీవరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పంచేకొద్దీ తరగనిది రక్తం- రక్తదాన శిబిరానికి

# విశేష స్పందన

**గుంతకల్లు నవంబర్ 23 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఎస్కేపి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జనవిజ్ఞాన వేదిక ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ రక్తాన్ని ప్రభుత్వ గుంతకల్లు బ్లడ్ బ్యాంక్ వారు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రెండవ పట్టణ సీఐ మస్తాన్ మరియు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ , రూరల్ ఎస్ఐ రాఘవేంద్రప్ప తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ..... అన్ని దానాల్లో కన్నా రక్త దానం మిన్న అని మానవుని శరీరంలో 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుందని రక్తదాన సమయంలో కేవలం 350 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారని రక్తదానం చేసే కొద్ది కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని మానవుని దేహం చలమ లాంటిదని రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య బారిన పడకపోవడమే కాకుండా పోయే ప్రాణాలకు పునర్జన్మను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్ స్కూల్ కరస్పాండెంట్ కొట్టరం మాథ్యూ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ , ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ నేషనల్ వాలంటీర్ సంజీవ్ రాయుడు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజ్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్, జనవిజ్ఞాన వేదిక నాయకులు చంద్రశేఖర్, టీచర్ మల్లయ్య, మిమిక్రీ కళాకారుడు కొమ్మే లింగమూర్తి ,ల్యాబ్ టెక్నీషియన్లు బ్లడ్ బ్యాంక్ సత్య,ఉమా రాజు తదితరులు పాల్గొన్నారు.



24 Nov 2024
Jyothi Andhra Pradesh And Rayalaseema

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**గుంతకల్ జ్యోతి న్యూస్:**

శనివారం గుంతకల్ పట్టణంలోని ఎస్కేపి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జనవిజ్ఞాన వేదిక ఎన్ఎస్ఎస్ మరియఎన్‌సిసి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 50 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ రక్తాన్ని ప్రభుత్వ గుంతకల్ బ్లడ్ బ్యాంక్ వారు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా టూ టౌన్ సీఐ మస్తాన్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ రూరల్ ఎస్ఐ రాఘవేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ అన్ని దానాల్లో కన్నా రక్త దానం మిన్న అని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంస



పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్ స్కూల్ కరస్పాండెంట్ కొట్టరం మాథ్యూ,ఎన్‌సిసి ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ ఎన్ఎస్ఎస్ ప్రో గ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ ఎన్ఎస్ఎస్ నేషనల్ వాలంటీర్ సంజీవ్ రాయుడు అధ్యా పకులు డాక్టర్ నాగరాజ్ ఫిజికల్ డైరెక్టర్ సురేష్ జనవిజ్ఞాన వేదిక నాయకులు చంద్ర శేఖర్ టీచర్ మల్లయ్య మిమిక్రీ కళాకారుడు కొమ్మే లింగమూర్తి ల్యాబ్ టెక్నీషియన్లు బ్లడ్ బ్యాంక్ సత్య,ఉమా రాజు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

గుంతకల్ **నవంబర్ 23 ( విశ్వజ్యోతి ప్రతినిధి )** :గుంతకల్ పట్టణంలోని ఎస్కేపి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జనవిజ్ఞాన వేదిక ,ఎన్ ఎస్ ఎస్. ఎన్ సి సి,ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ రక్తాన్ని ప్రభుత్వ గుంతకల్ బ్లడ్ బ్యాంక్ వారు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా టూ టౌన్ సీఐ మస్తాన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ రూరల్ ఎస్ఐ రాఘవేంద్రప్ప తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ అన్ని దానాల్లో కన్నా రక్త దానం మిన్న అని మానవుని శరీరంలో శరీరంలో 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుందని రక్తదాన సమయంలో కేవలం 350 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారని రక్తదానం చేసే కొద్ది కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని మానవుని దేహం చలమ లాంటిదని రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య బారిన పడకపోవడమే కాకుండా పోయే ప్రాణాలకు పునర్జన్మను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్ స్కూల్ కరస్పాండెంట్ కొట్టరం మాథ్యూ, తదితరులు పాల్గొన్నారు



ABN ఆంధ్రజ్యోతి



## క్లుప్తంగా..

### రక్తదాన శిబిరం

గుంతకల్లు టౌన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్కేపీ డిగ్రీ కళాశాలలో శనివారం రక్తదాన శిబిరాన్ని జేవీవీ, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టూటౌన్ సీఐ మస్తాన్, రూరల్ ఎస్ఐ రాఘవేంద్రప్ప హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. అనంతరం కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నారాయణ, ఎన్సీసీ ప్రోగ్రాం అధికారి బాలకృష్ణ, అధ్యాపకులు , పీడీలు తదితరులు పాల్గొన్నారు.

## పంచేకొద్దీ తరగనిది రక్తం

### రక్తదాన శిబిరానికి విశేష స్పందన





గుంతకల్లు (అనంత న్యూస్) గుంతకల్లు పట్టణంలోని ఎస్కేపి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జనవిజ్ఞాన వేదిక .ఎస్.ఎస్., ఎన్.సీ.సీ. ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు ఈ రక్తాన్ని ప్రభుత్వ గుంతకల్ బ్లడ్ బ్యాంక్ వారు సేకరించడం జరిగింది ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా టూ టౌన్ సీఐ మస్తాన్, రూరల్ ఎస్ఐ రాఘవేంద్రప్ప, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ అన్ని దానాల్లో కన్నా రక్త దానం మిన్న అని మానవుని శరీరంలో శరీరంలో 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుందని రక్తదాన సమయంలో కేవలం 350 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారని రక్తదానం చేసే కొద్ది కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని మానవుని దేహం చలమ లాంటిదని రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య బారిన పడకపోవడమే కాకుండా పోయే ప్రాణాలకు పునర్జన్మను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్ స్కూల్ కరస్పాండెంట్ కొట్టరం మాథ్యూ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాంఆఫీసర్ నారాయణ ఎన్.సీ.సీ. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ ఎన్.ఎస్.ఎస్ నేషనల్ వాలంటీర్ సంజీవ్ రాయుడు అధ్యాపకులు డాక్టర్ నాగరాజ్ ఫిజికల్ డైరెక్టర్ సురేష్ జనవిజ్ఞాన వేదిక నాయకులు చంద్రశేఖర్ టీచర్ మల్లయ్య మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్లు బ్లడ్ బ్యాంక్ సత్య, ఉమా రాజు పాల్గొన్నారు.



త్వరలో మీతో.. మీ చంద్రబాబు.. మన్‌కీ బాత్ తరహాలో సంక్రాంతి నుంచి ప్రారంభం

# అక్షరభూమి

సమగ్ర సామాజిక రాజకీయవారపత్రిక

అక్షరభూమి వారపత్రికకు నియోజకవర్గాల వారీగా ఇన్‌ఛార్జిలు కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది సెల్ నెంబర్లో సంప్రదించగలరు. సెల్ :95024 20111

ప్రచురణ: తిరుపతి సంపుటి:4 సంచిక :40 సంపాదకులు: జి.రమేష్‌బాబు ఆదివారం 24 నవంబర్ 2024 పేజీలు: 4 వెల:2

విజయం కోసం నిరంతరం పనిచేశారని, అదే విధంగా స్తుండటంతో పోలవరం పనులు పూర్తి చేయడం కాగానే పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ... ప్రాణదాతలవ్వండి

గుంతకల్లు అక్షరభూమి: గుంతకల్లు పట్టణంలోని స్థానిక ఎస్కే పి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జనవిజ్ఞాన వేదిక ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ రక్తాన్ని ప్రభుత్వ గుంతకల్లు బ్లడ్ బ్యాంక్ వారు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య, సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా టూ టౌన్ సీఐ ఏపీ మస్తాన్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా. హరి ప్రసాద్ యాదవ్ రూరల్ ఎస్ఐ రాఘవేంద్రప్ప, ప్రసంగిస్తూ అన్ని దానాల్లో కన్నా రక్త దానం మిన్న అని మానవుని శరీరంలో 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుందని రక్తదాన సమయంలో కేవలం 350 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారని రక్తదానం చేసే కొద్ది కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని మానవుని దేహం చలమ లాంటిదని రక్తదానం వల్ల ఎలాంటి అనారోగ్య బారిన పడకపోవడమే కాకుండా పోయే ప్రాణాలకు పునర్జన్మను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్ స్కూల్ కరస్పాండెంట్ కొట్టరం మాథ్యూ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, ఎన్ సీసీ ప్రోగ్రాం ఆఫీసర్



డాక్టర్ బాలకృష్ణ ఎన్ఎస్ఎస్ నేషనల్ వాలంటీర్ సంజీవరాయుడు, అధ్యాపకులు డా పి నాగరాజ్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ జనవిజ్ఞాన వేదిక నాయకులు చంద్రశేఖర్ టీచర్ మల్లయ్య మిమిక్రీ కళాకారుడు కొమ్మే లింగమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్లు బ్లడ్ బ్యాంక్ సత్య, ఉమా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

5 బుధవారం ,27-11-2024

# భారత రాజ్యాంగం అత్యున్నతమైన : ఏస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య



గుంతకల్లు,నవంబర్26.అక్షర టైమ్స్:-

భారత రాజ్యాంగం రాజ్యాంగానికి రాజ్యాంగం అని ప్రపంచ స్థాయిలో అత్యున్నత రాజ్యాంగంగా గుర్తింపు పొందని ఎస్కేపి డిగ్రీప్రభుత్వం కళాశాల ప్రిన్సిపాల్ ఏ లక్ష్మయ్య అన్నారుస్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను తెలియజేస్తూ రాజ్యాంగ సమితి చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సుమారు 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన బాధ్యతలను విద్యార్థులందరూ తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. 2015కు ముందు ఈరోజున న్యాయ దినోత్సవంగా మాత్రమే నిర్వహించేవారు 2015 నుండి న్యాయ దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవం రెండును నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం సూచించిందని విద్యార్థులకు తెలియజేశారు. హిస్టరీ అధ్యాపకులు కె గోపి నాయక్ గారు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పనలో జరిగిన అనేక చారిత్రక సంఘటనలన్నింటినీ విద్యార్థులకు తెలియజేశారుఅన్న అరిస్టాటిల్ గారి మాటలను గుర్తు చేస్తూ ఆటవిక జీవన విధానం నుండి నాగరిక జీవన విధానానికి మధ్య జరిగినటువంటి పరిణామ క్రమాన్ని విద్యార్థులకు తెలియజేశారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజనీతి శాస్త్ర విభాగం అంతర్జాలంలో క్విజ్ నిర్వహించి అందరికీ ఈ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం ఓబులేసు గారు రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి దేవీ చైతన్య గారు హిస్టరీ అధ్యాపకులు కే గోపి నాయక్ గారు ఇతర అధ్యాపకులు బాలకృష్ణ, నారాయణ, కిరణ్ కుమార్, వనజమ్మ, ప్రభాకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు



## సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే: ఎస్ కే పి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య మహనీయుల సంస్మరణ సేవా సమితి నాయకులు సందే మాధవ్



గుంతకల్లు నియోజకవర్గ బహుజన టైమ్స్ ప్రతినిధి (ఆనందరాజు):మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి నీ పురస్కరించుకొని మహనీయుల సంస్మరణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య, మహనీయుల సంస్మరణ సేవా సమితి నాయకులు సందే మాధవ్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య, మహనీయుల సంస్మరణ సేవా సమితి నాయకులు సందే మాధవ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే సమాజం మారాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమవు తుందని నమ్మి ప్రతి ఒక్కరికి విద్య వ్యాప్తి కోసం అక్షర యుద్ధం చేసిన అలుపెరగని అక్షర యోధుడు, సామాజిక సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని విద్య కోసం ఆయన సేవలను నేటితరం విద్యార్థిని విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ జనార్దన్ శాస్త్రి, డాక్టర్ బాలకృష్ణ,బసవరాజు,డాక్టర్ ఓబులేషు,సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

29 Nov 2024 - Page 7

కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే

ఎస్ కే పి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య, మహనీయుల సంస్మరణ సేవా సమితి నాయకులు సందే మాధవ్





**గుంతకల్లు నవంబర్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి నీ పురస్కరించుకొని మహనీయుల సంస్మరణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య, మహనీయుల సంస్మరణ సేవా సమితి నాయకులు సందే మాధవ్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య, మహనీయుల సంస్మరణ సేవా సమితి నాయకులు సందే మాధవ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే సమాజం మారాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమవు తుందని నమ్మి ప్రతి ఒక్కరికి విద్య వ్యాప్తి కోసం అక్షర యుద్ధం చేసిన అలుపెరగని అక్షర యోధుడు, సామాజిక సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని విద్య కోసం ఆయన సేవలను నేటితరం విద్యార్థిని విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ జనార్దన్ శాస్త్రి, డాక్టర్ బాలకృష్ణ,బసవరాజు,డాక్టర్ ఓబులేషు,సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.